క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి పోటీలకు చేగొమ్మ విద్యార్థులు


పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

కూసుమంచి: వనపర్తి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి బాలికల ఖోఖో పోటీలకు మండలానికి చెందిన చేగొమ్మ ఉన్నత పాఠశాల విద్యార్థినులు కుక్క వర్ష, దొంతు ఉమా మహేశ్వరీ జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఈపోటీలు ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు జరగనుండగా మంగళవారం విద్యార్థినులను హెచ్‌ఎం రాధాకృష్ణ, పీఈటీ కవిత, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థినికి అభినందన


సంజులత

రఘునాథపాలెం: కల్లూరులో నిర్వహించిన జిల్లా స్థాయి ఖో–ఖో అండర్–17 బాలికల విభాగంలో కేజీబీవీ రఘునాథపాలెంకు చెందిన విద్యార్థిని టి.సంజులత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు స్పెషల్ ఆఫీసర్ వై.లత తెలిపారు. మంగళవారం సంజులతను పీఈటీ నాగేంద్రమ్మతో కలిసి అభినందించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం శైలజ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల సమస్యపై స్పందించిన పొంగులేటి

ఖమ్మంవన్‌టౌన్: నేలకొండపల్లి మండలం చెరువు మాదారంలోని ఖబరస్తాన్ సమస్యను కాంగ్రెస్ ప్రచార కమిటీ కోచైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిష్కరించారు. ఖబరస్తాన్‌లో గుంతలు పడి వర్షపు నీరు నిలువగా ఇబ్బంది పడుతున్నట్లు అన్వర్ ఫౌండేషన్ చైర్మన్ జిలానీ పలువురితో కలిసి పొంగులేటికి మంగళవారం వివరించారు. దీంతో ఆయన రహదారిపై గుంతలు పూడ్చేందుకు 500 ట్రక్కుల మట్టి పంపిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు సుభాని, రియాజ్, ఖలీల్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లైట్ల వితరణ

కూసుమంచి: మండలంలోని గట్టుసింగారంలోని కస్తూర్బా విద్యాలయానికి గట్టుసింగారం గ్రామానికి చెందిన నెల్లూరి వీరభద్రం నాలుగు ఫ్లడ్‌లైట్లను వితరణ చేశారు. మంగళవారం వీటిని ఎస్‌ఓ అజితకుమారికు అందజేయగా.. దాతకు ఎస్‌ఓ, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆస్పత్రిలో కనీస సౌకర్యాలు కల్పించాలి

నేలకొండపల్లి: ప్రభుత్వ ఆస్పత్రిలో కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రజాపంథా రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.వై.పుల్లయ్య డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం వైద్యాధికారి శ్రావణ్‌కుమార్‌కు వినతి ప్రతం అందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య, శివలింగం, పి.రామదాసు, రాకేశ్, చిర్రా భిక్షం, పెరుమాళ్ల పిచ్చయ్య, వెంకమ్మ, సరిత, వెంకన్న, వెంకటేశ్వర్లు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	స్కంద
వినోద	పెద్దకాపు 1, స్కంద
సాయిరాం	స్కంద
ఆదిత్య	మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి, స్కంద
శ్రీనివాస	చంద్రముఖి 2

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	18	బచ్చలికూర	5
వంకాయ	46		20
బెండకాయ	20	పాలకూర	4
పచ్చిమిర్చి	36		20
కాకర	30	చుక్కకూర	4
బోడ కాకర	80		20
బీర	40	తోటకూర	5
దొండ	20		20
పొట్లకాయ	30	గోంగూర	4
చిక్కుడు	86		20
గోరుచిక్కుడు	36	మెంతికూర	4
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	46	కొత్తిమీర	1
ఆలుగడ్డ	24		30
చామగడ్డ	40	పుదీన	1
క్యారెట్	40		20
క్యాప్సికం	60	-ఖమ్మం వ్యవసాయం	

ఇంత అభివృద్ధిని ఊహించారా..?

ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ


ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి అజయ్‌కుమార్

ఖమ్మంఅర్బన్: గత తొమ్మిదేళ్ల క్రితంతో ఖమ్మం ఇప్పుడు ఎలా ఉంది.. ఇంతటి అభివృద్ధిని ఎవరూ ఊహించకున్నా... పట్టుదలతో సాధించామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వెల్లడించారు. ఖమ్మం 12వ డివిజన్‌లో పోలవరపు శ్రీకాంత్, మన్నె కిషోర్‌కుమార్ ఆధ్వర్యాన మంగళవారం ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మాట్లాడారు. ఖమ్మంలో అన్ని సౌకర్యాలు, వసతులు ఏర్పాటు చేయడంతో ఇక్కడ భూములు ధరలు పెరగడమే కాక ప్రజలు నివాసముండేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని తెలిపారు. ఐదేళ్ల క్రితం ఖమ్మంలో 88 అపార్ట్‌మెంట్లు ఉంటే.. ఇప్పుడు ఆ సంఖ్య 700కు చేరిందని చెప్పారు. రూ.900 కోట్లతో మున్నేరుకు నిర్మించే రిటైనింగ్ వాల్, తీగల వంతెనకు ఇటీవల మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారని పేర్కొన్నారు. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకుని మరింత అభివృద్ధి జరగాలంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీఆర్‌ను ఆశీర్వదించాలని మంత్రి పువ్వాడ కోరారు. మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్ చిరుమామిళ్ల లక్ష్మీనాగేశ్వరరావుతో పాటు వల్లభనేని రామారావు, నంబూరి ప్రసాద్, దేవభక్తుని హేమంత్, దిలీప్ చౌదరి, రమేష్, సుబ్బారావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చీకట్లను తొలగించాలని...

రఘునాథపాలెం: ఏ వీధి, గ్రామం చీకట్లో ఉండొద్దనే భావనతోనే హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయిస్తున్నట్లు రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. మండలంలోని పరికలబొడుతండా, మల్లేపల్లి, రాములుతండా, బావాజీ తండా, జింకలతండా గ్రామాల్లో రూ.1.92కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించి జింకలతండాలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. తండాలను పంచాయతీలుగా మార్చడంతో స్థానికులకే పాలనాపగ్గాలు వచ్చాయని తెలిపారు. కాంగ్రెస్ నేతలు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. డీసీసీబీ, సుడా చైర్మన్లు కూరాకుల నాగభూషణం, విజయకుమార్, ఎంపీపీ భూక్యా గౌరి, జెడ్పీటీసీ మాలోత్ ప్రియాంక, బీఆర్‌ఎస్ మండల ధ్యక్షుడు అజ్మీరా వీరూనాయక్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యాన వినతులు..


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: తెలంగాణలో పనిచేస్తున్న హైర్(అద్దె) బస్ డ్రైవర్లందరినీ బేషరతుగా ప్రభుత్వంలో విలీనం చేయాలని, ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్‌ఐ, ప్రమాద బీమా, పదవి విరమణ బెనిఫిట్స్ తదితర సమస్యలను పరిష్కరించాలని మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యాన మంత్రి అజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. జిల్లా అధ్యక్షుడు గాదె లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన అద్దె బస్సు డ్రైవర్ల సంఘం సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బీ.జీ. క్లైమెంట్ అద్దె బస్ డ్రైవర్ల సమస్యలపై మాట్లాడుతూ.. ఆర్టీసీ పర్మినెంట్ డ్రైవర్లతో పాటుగా అద్దె బస్ డ్రైవర్లకు పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించాలని, దురదృష్టవశాత్తు ప్రమాదం సంభవించి, లైసెన్స్ సస్పెండ్ అయినా సస్పెండు కాలం పూర్తికాగానే తిరిగి విధుల్లో చేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, ఉపాధ్యక్షుడు పేరబోయిన మోహన్‌రావు, ఎండీ జాకిరుద్దీన్, ఖమ్మం జిల్లా హైర్ బస్ డ్రైవర్స్ అండ్ ఆధర్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఉపేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, నాయకులు అంజి, వేణు, లక్ష్మణ్, వీరన్న నరసింహ, వినయ్, రామాంజనేయులు, పెరుగు కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలపై..

ఆశావర్కర్లతో కలిసి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మ విష్ణు, కల్యాణం వెంకటేశ్వరరావులు మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆశాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. సంఘ నాయకులు జాలరపు మంగమ్మ, రమణ, విజయ, ఝాన్సీ, సునీత, శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి


భగవత్‌వీడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కూసుమంచి: ప్రజలకు పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి కోరారు. మండలంలోని భగవత్‌వీడు, బికారితండాల్లో రూ.60 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రహదారుల నిర్మాణ పనులకు ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చాకే పల్లెలు అభివృద్ధి బాట పట్టాయని తెలిపారు. ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం భారీగా నిధులను కేటాయిస్తుందని, అన్ని వర్గాల ప్రజలు ఈ ప్రభుత్వ హయాంలోనే లబ్ధిపొందారని, ఇటువంటి ప్రభుత్వాన్ని మరోమారు ఎన్నుకుని మరింత అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ శ్రీనివాస్‌నాయక్, వైస్ ఎంపీపీ కంచర్ల పద్మ, ఆత్మా కమిటీ చైర్మన్ రామసహాయం బాలకృష్ణారెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్ వద్ద వినియోగదారుల నిరసన

- కొలతల్లో అక్రమాలు జరుగుతున్నాయంటూ నిలదీత


పెట్రోల్ బంక్ వద్ద ఆందోళన చేస్తున్న బాధితులు

నేలకొండపల్లి: పెట్రోల్ బంక్‌లపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టానుసారంగా పెట్రోల్‌బంక్ నిర్వాహకులు వ్యవహరిస్తున్నారని వినియోగదారులు నిరసన వ్యక్తం చేసిన సంఘటన ఇది. వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రంలోని ఓ పెట్రోల్ బంక్ వద్దకు మంగాపురంతండా పంచాయతీలోని చిన్న తండాకు చెందిన బాషా, రాజా అనే యువకులు మంగళవారం వచ్చి రూ.200 పెట్రోల్‌ను బాటిల్‌లో పోయించుకున్నారు. కానీ ఇచ్చిన డబ్బులకు తగ్గట్టుగా పెట్రోల్ రాలేదని అనుమానం వచ్చి.. మరోమారు రూ.100 పెట్రోల్ పోయించుకున్నారు. మళ్లీ తేడా వచ్చినట్లు గమనించి బంక్ వద్ద ఆందోళనకు దిగారు. వినియోగదారులను మోసం చేస్తున్నారని ఆరోపిస్తూ.. అరుపులు, కేకలతో బంక్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గొడవకు దిగకుండా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించగా.. ఆందోళన విరమించారు. కాగా, బంక్‌లపై అధి కారులు ప్రత్యేక దృష్టి సారించాలని బాధితులు కోరారు.

తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు


మిరపతోటను పరిశీలిస్తున్న ఏఓ తారాదేవి

కామేపల్లి: మిరపలో తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి భూక్యా తారాదేవి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జాస్తిపల్లి గ్రామంలో మిరప తోటలను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. అనంతరం రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. మిరపలో పచ్చరసం పీల్చే దోమ ఉధృతిని నివారించాలని, అప్పుడే మిరప మొక్కల ఎదుగుదల ఆశాజనకంగా ఉంటుందన్నారు. తోటలో మిరప ఉధృతిని తెలుసుకునేందుకు గానూ పసుపు రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేయాల పేర్కొన్నారు. తోట చుట్టూ జొన్న, మొక్కజొన్న విత్తుకోవాలని, జెమిని వైరస్ సోకిన మొక్కలను తొలగించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ జగదీశ్వర్, రైతులు దేవండ్ల సీతారాములు, నల్లమోతు రవి, రామకృష్ణ, గడ్డం కిషోర్, దొడ్డ లింగయ్య, మల్లెంపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

ఖమ్మం వైద్యవిభాగం: ఈ నెల 5న హైదరాబాద్ డైరెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపునిచ్చింది. వైద్య, ఆరోగ్య శాఖ విడుదల చేసిన 142 జీఓ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. మంగళవారం నగరంలో అన్ని యూనియన్లు, పారా మెడికల్ అసోసియేషన్లు రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా, ప్రజాప్రతినిధులకు మెమోరాండంలు, మహాత్మా గాంధీ జయంతి రోజున నిరసన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తితో హైదరాబాద్‌లో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో నాయకులు తాళ్లూరి శ్రీకాంత్, భాస్కర్, కృష్ణారావు, వేణుగోపాల్, రాధాకృష్ణ, రమణ, ఏడుకొండలు, జె.శ్రీనివాస్, విజయ, సరోజ, రాజేశ్వరి పాల్గొన్నారు.

రుణ పరిమితి పెంచాలి

ఖమ్మం అర్బన్: ఆంధ్రాబ్యాంక్ కర్షక సేవ సహకార సంఘం లిమిటెడ్ టేకులపల్లి రుణ పరిమితి రూ.36 కోట్ల నుంచి రూ.52 కోట్లకు పెంచాలని కోరుతూ బ్యాంక్ చైర్మన్ భీరెడ్డి నాగచంద్రారెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ కార్యాలయంలో సీజీఎం కె.భాస్కర్‌రావు, డీజీఎంలు శ్రీకృష్ణన్న, హన్మంతరెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. ఈకార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్‌కుమార్, డైరెక్టర్లు లింగా నాగర్జునరావు, వాకదని రాంనారాయణ, రావెళ్ల కిషన్, ఇనుప రాంబాబు, భుక్యా ఉపేందర్, సీఈఓ బుర్ర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాల పంపిణీలో అలసత్వం తగదు

ఖమ్మంమయూరిసెంటర్: విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు మాసాలు గడిచినా ప్రభుత్వం నేటికీ పాఠశాలలోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయకపోతే పరీక్షలు ఎలా రాస్తారని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికాల రామకృష్ణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం స్థానిక గిరి ప్రసాద్ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పలు సబ్జెక్టులకు సంబంధించి పార్ట్–1 పుస్తకాలు రాగా, పార్ట్–2 పుస్తకాలు ఇంకా రాలేదని, దీనితో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని, ప్రభుత్వం వెంటనే పాఠ్యపుస్తకాలు అందజేయాలని డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు రాకేష్, రోహిత్, ప్రతాప్, ఆకాశ్, మురళి, మలుసూరు, గోపినాథ్, నరేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

భోజన వర్కర్ల వంటావార్పు

తిరుమలాయపాలెం: మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ మధ్యాహ్న భోజన వర్కర్లు మంగళవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఎం జిల్లా నాయకుడు బండి రమేష్, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకుడు కమ్మకోమటి నాగేశ్వరరావులు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. జీఓ నంబర్ 8 ప్రకారం వేతనాలను ఏరియర్స్‌తో సహా చెల్లించాలని, పెండింగ్ ఉన్న బిల్లులను చెల్లించాల ని, ఉద్యోగ భద్రత కల్పించాలని, బ్యాంకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, తిమ్మిడి హన్మంతరావు, సీఐటీయూ మండల కార్యదర్శి వీరన్న, ముత్తమ్మ, పద్మ, వీరమ్మ, జాన్‌బీ, సుహాసిని, జ్యోతి పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన


నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

నేలకొండపల్లి/కామేపల్లి/తిరుమలాయపాలెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఐఆర్ ప్రకటనను నిరసిస్తూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యాన నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా యూఎస్‌పీసీ సంఘం నాయకుడు టి.గురవయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలతో చర్చించకుండా ఏకపక్షంగా కేవలం 5 శాతం మధ్యంతర భృతిని ప్రకటించడం సరికాదని అన్నారు. అలాగే కామేపల్లి మండలం కొత్తలింగాల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్ష,కార్యదర్శి గుడిపూడి శ్రీనివాసరావు,పి.రాములు, తిరుమలాయపాలెంలో పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు సుదర్శనం, ప్రభాకర్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న వివిధ బిల్లులు, డీఏ ఏరియర్స్, జీపీఎఫ్, పీఆర్సీ, ఇతర బకాయిలు వెంటనే వ్యక్తిగత ఖాతాలో జమ చేయాలని, 15 శాతం ఐఆర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో టి.గోవిందరావు, డి.కోటేశ్వరరావు, శ్రీదేవి, ఏ.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

'ఇళ్లు అడిగితే దౌర్జన్యం'


మాట్లాడుతున్న మహ్మద్ జావీద్, తదితరులు

ఖమ్మంవన్‌టౌన్: డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అడిగితే పేదలపై పోలీసులు, రౌడీమూకలు దౌర్జన్యం చేశారని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావీద్ అన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలోని 8వ డివిజన్ కేసీఆర్ టవర్స్‌లో డబ్బులు ఇచ్చిన వారికే ఇళ్లు ఇచ్చారని అడుగగా, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్‌పై కక్ష్య సాధింపు చర్యలో భాగంగానే మంత్రి అనుచరులు ఎస్సీ, ఎస్టీ మహిళపై అధికారం అడ్డం పెట్టుకుని దాడులకు పాల్పడ్డారని తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అర్హులకు కాకుండా బీఆర్‌ఎస్ పార్టీ వారికే కేటాయించారన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మలీదు వెంకటేశ్వర్లు, రఫీదాబేగం, మిక్కిలినేని మంజుల, పల్లబోయిన భారతీచంద్రం, ముస్తఫా, కొప్పెర సరిత, స్వరూప, నరేష్ పాల్గొన్నారు.

విశ్వరూప పాదయాత్ర పోస్టర్లు ఆవిష్కరణ

ఖమ్మం మామిళ్లగూడెం: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేలా వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్‌తో ఈ నెల 7 నుంచి వచ్చే నెల 7 వరకు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ చేపట్టిన విశ్వరూప మహా పాదయాత్రను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ యాతాకుల రాజన్న కోరారు. దీనికి సంబంధించిన పోస్టర్లను మంగళవారం ఖమ్మం అంబేడ్కర్ భవన్ ప్రాంగణంలో ఆయన ఆవిష్కరించారు. నవంబర్ 7న హైదరాబాద్‌లో పాదయాత్ర ముగింపు సభకు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సునిల్ మాదిగ, నగర అధక్షుడు రాము, శ్రీనివాస్ సైదులు, జనార్దన్, నాగేశ్వరావు, వీరస్వామి, కృష్ణ, శ్రీను, రాజేష్, రవీందర్, సురేష్, పాషా, మధు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ దళితబంధు ఇవ్వాలని ఆందోళన

కూసుమంచి: అర్హులైన దళితులందరికీ దళిత బంధు పథకం వర్తింపజేయాలని బీఎస్పీ ఆధ్వర్యాన మంగళవారం మల్లేపల్లికి చెందిన పలువురు దళితులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. తమకు కూడా పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ఆందోళనకు దిగిన వారితో మాట్లాడగా.. మండలంలో అర్హులైన వారందరినీ గుర్తించి సంపూర్ణంగా దళితబంధు అమలయ్యేలా చూడాలని నాయకులు కోరారు. దీంతో అర్హులను గుర్తించాకే దళిత బంధు వర్తించేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు దుంపల సాయిచరణ్, పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం


పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న శ్రీధర్‌రెడ్డి

ఖమ్మం మామిళ్లగూడెం: స్వచ్ఛ భారత్ ఒక నినాదం కాదని.. సామూహిక అవసరమని మన పరిసరాలు శుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని ఏడో డివిజన్‌లో కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ ఆధ్వర్యాన చేపట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మోదీ నాయకత్వంలో గత 75 ఏళ్ల స్వాతంత్ర్య భారత దేశంలో మునుపెన్నడూ లేని విధంగా స్వచ్ఛ భారత్ దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. భారత్‌ను ఆరోగ్య భారత్, స్వచ్ఛ భారత్‌గా నిర్మించుకొని ప్రపంచ దృష్టిని మనవైపు మళ్లించేలా సామాజిక కార్యకర్తలందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దొడ్డా అరుణ, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వాకదాని రామకృష్ణ, పల్లపు వెంకన్న, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

మహ్మదాపురంలో గడగడపకూ కాంగ్రెస్


మహిళకు బొట్టు పెడుతున్న నాయకురాలు

తిరుమలాయపాలెం: మండలంలోని మహ్మదాపురంలో మంగళవారం గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాదరెడ్డి పాల్గొని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలుచేయనున్న కరపత్రాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తుండగా, మరోమారు అలాగే అధికారంలోకి రావాలని చూస్తోందని తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి బీఆర్‌ఎస్‌కు గుణపాఠం చెప్పడంతో పాటు కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, నాయకులు చావా శివరామకృష్ణ, రామసహాయం నరేష్‌రెడ్డి, కొప్పుల అశోక్, కిరణ్, పొంగులేటి శ్రీలక్ష్మి, చావా విజయ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఐఏ దాడులను ఖండించండి

ఖమ్మంమయూరిసెంటర్: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పౌర హక్కుల, ప్రజా సంఘాల కార్యకర్తల ఇళ్లపై ఎన్ఐఏ ఆకస్మిక దాడులు చేసి, వారిపై అక్రమ కేసులు బనాయించడాన్ని పౌరహక్కుల సంఘం తీవ్రంగా ఖండిస్తుందని సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల పావెల్ ఒక ప్రకటనలో తెలిపారు. మోదీ దేశంలో మనువాద రాజ్యాంగాన్ని అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ, ప్రజలను చైతన్యపరుస్తున్న పౌరహక్కుల ప్రజా సంఘాల కార్యకర్తలను మూకుమ్మడిగా జైళ్లకు తరలించడం కోసం ఎన్ఐఏ ఈ దాడులను నిర్వహించిందని ఆరోపించారు. ఈ దాడులను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు.

వణ్యప్రాణుల వారోత్సవాలు



మాట్లాడుతున్న వనజీవి రామయ్య


ఖమ్మంరూరల్: మండలంలోని తెల్దార్‌పల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం వణ్యప్రాణుల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అందరం వణ్యప్రాణులను కాపాడుకోవాలని తెలిపారు. తర్వాత విద్యార్థులకు ఈ విషయంపై వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఓ పి.శ్రీనివాసరావు, డీఆర్‌ఓ పి.సురేష్‌కుమార్, సెక్షన్ ఆఫీసర్ పి.దానియేలు, బీట్ ఆఫీసర్ ఎం.హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'రెజొనెన్స్' ఫీల్డ్ ట్రిప్

ఖమ్మం సహకారనగర్: ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా స్థానిక వీడీవోస్ కాలనీలోని రెజొనెన్స్ ప్రీ ప్రైమరీ విద్యార్థులు స్థానిక ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్‌ను, సూపర్ మార్కెట్‌ను మంగళవారం సందర్శించినట్లు పాఠశాల డైరెక్టర్లు ఆర్‌వీ నాగేంద్ర కుమార్, నీలిమ, శ్రీధరావులు తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు సమాజంపై అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా ఫీల్డ్‌ట్రిప్‌కు తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఓవరాల్ చాంపియన్ 'హార్వెస్ట్'


ట్రోఫీతో హార్వెస్ట్ స్కూల్‌కు విద్యార్థులు


రన్నరప్‌గా నిలిచిన శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు

ఖమ్మం స్పోర్ట్స్: నగరంలోని హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహిస్తున్న సౌత్ జోన్ మండల స్థాయి క్రీడలు మంగళవారం ముగిశాయి. మూడు రోజుల పాటు జరిగిన ఈ క్రీడల్లో ఓవరాల్ చాంపియన్స్‌గా హార్వెస్ట్ స్కూల్ 90 పాయింట్లతో అగ్రస్థానంలో నిలవగా.. రెండో స్థానంలో శ్రీచైతన్య స్కూల్ నిలిచింది. ఇక మూడో స్థానంలో న్యూ ఇరా, ఎస్.ఆర్ స్కూల్ 15 పాయింట్లు చొప్పున సంయుక్త విజేతలుగా నిలిచారు. ఈ పోటీల్లో 16 పాఠశాలలకు చెందిన అండర్–14, 17 బాలబాలికలకు వాలీబాల్, త్రోబాల్, కబడ్డీ, ఖో–ఖో క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన కరస్పాండెంట్ పి.రవిమారుత్, క్రీడల కన్వీనర్, ప్రిన్సిపాల్ ఆర్.పార్వతీరెడ్డి, పీడీలు సత్యనారాయణ, గోపాల్, పారిజాతం తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీఈటీలు బి.నాగయ్య, టి.గోపాల్‌రావులు పాల్గొన్నారు.